క్లుప్తంగా

రోగులను చిరునవ్వుతో పలకరించాలి

కైకలూరు: ఆస్పత్రులకు వచ్చే రోగులను వైద్యులు చిరునవ్వుతో పలకరిస్తే వారికి సగం బాధలు మాయమవుతాయని ఎమ్మెల్యే డీఎన్నార్ చెప్పారు. కైకలూరు సీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ హోదాలో శనివారం ఎమ్మెల్యే నిర్వహించారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ వి.రాంబాబు అజెండాలోని అంశాలను వివరించగా, కమిటీ ఆమోదించింది. ముందుగా సీహెచ్‌సీలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చాంబర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, అభివృద్ధి కమిటీ సభ్యులు మీగడ వెంకట కృష్ణారావు, దూలం వీర శ్యామ్ ఫణికుమార్, భట్రాజు శివాజీ, నిమ్మల సాయి, వైద్యులు దుర్గాప్రసాద్, నీలిమ, కీర్తి, జూనియర్ అసిస్టెంట్ దీపక్ పాల్గొన్నారు.

10 నుంచి సంక్రాంతి సంబరాలు

గుడివాడరూరల్: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో 10, 11 తేదీల్లో నిర్వహించే సంక్రాంతి సంబరాలను ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు పేర్కొన్నారు. 10న ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల ప్రదర్శన, మ్యూజికల్ చైర్స్, కోలాట ప్రదర్శన, కూచిపూడి నృత్య ప్రదర్శనల పోటీలు 11న 2కే, 4కే, 6కే రన్ పోటీలు, సాంస్కృతిక పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు స్టేడియం ఆఫీస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కమిటీ సభ్యుడు రఘుబాబు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తోట్లవల్లూరు: స్థానిక లయన్స్ కార్యాలయంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు సీహెచ్ వాణి 40 మంది వృద్ధులకు దుప్పట్లు, అల్పాహారాన్ని శనివారం అందజేశారు. క్లబ్ ప్రతినిధులు రజని, పద్మ, మాధురీరాణి, సుజాత, విపుల, వల్లూరు మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

వలంటీర్ల నియామకం

ముదినేపల్లి రూరల్: గ్రామ వలంటీర్లు విధులను బాధ్యతతో నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలో నూతనంగా నియమితులైన గ్రామ వలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నియామక పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా పాల్గొన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

గుడివాడటౌన్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడివాడ ఆర్టీసీ డిపో ఇతర ప్రాంతాలకు 100 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జి.రాజేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఈ సర్వీసులు నడుస్తాయన్నారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు సర్వీసులు నడుపుతామని, రాను, పోనూ టికెట్‌లు కొనుగోలు చేసిన వారికి 10 శాతం రాయితీ ఉంటుందన్నారు.

క్రీడాకారుడికి నగదు బహుమతి

కైకలూరు: బ్యాడ్మింటన్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన కలిదిండి గ్రామానికి చెందిన మీగడ దామోదర్ చందుకు నగదు బహుమతిని నియోజకవర్గ శ్రీ కృష్ణా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేబోయిన వీర్రాజు కైకలూరు కార్యాలయంలో శనివారం అందించారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన 66వ ఏపీ క్రీడల ఫెడరేషన్ పోటీల్లో చందు సత్తాచాటాడు. క్రీడాకారుడికి బూరుబోయిన శ్రీనివాసరావు బ్యాట్‌ను అందించారు. చందును సన్మానించారు. బుర్రల నరసింహరాజు, గురజాల రవి, బూరుబోయిన మోహనరావు, సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

15 మంది జూదరుల అరెస్ట్

కైకలూరు: గ్రామాల్లో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కైకలూరు టౌన్ సీఐ ఎంవీఎస్.నాగరాజు హెచ్చరించారు. తామరకొల్లు, ఆటపాక గ్రామాల్లో పేకాట ఆడుతున్న 15 మంది జూదరులను శనివారం అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.5,330 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు.

జూదాలు నిర్వహిస్తే చర్యలు

పెదపారుపూడి: పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ పల్లా నాగకళ్యాణి హెచ్చరించారు. జూదరుల వివరాలను 94401 13645 నంబర్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల మంజూరు

- ఎమ్మెల్యే డీఎన్నార్
- కొనసాగుతున్న పింఛన్ వారోత్సవాలు


కలిదిండి ఏఎంసీ కార్యాలయంలో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు(కలిదిండి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కలిదిండి ఏఎంసీ కార్యాలయంలో మండలానికి ఈ ఏడాది నుంచి నూతనంగా మంజూరైన 209 మందికి పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ పింఛన్ పెంచుతున్నారన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచ్ మసిముక్కు మారుతీ ప్రసన్న, ఎంపీటీసీ సభ్యుడు సఫాయితుల్లా, కో ఆప్షన్ సభ్యుడు హాఫీజ్, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు గద్దె ఆనంద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, నాయకులు షేక్ చాంద్ బాషా, కందుల వెంకటేశ్వరరావు, నీలపాల భోగేశ్వరరావు, నున్న కృష్ణబాబు, కాలవ నల్లయ్య, ఎంపీడీఓ జె.సీతారాంకుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు పాల్గొన్నారు.

మొవ్వ: పేదవాని ఇంటిలో వెలుగులు నింపిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ కొండేటి ఇందిర పేర్కొన్నారు. మొవ్వ గ్రామంలోని కల్యాణ మండపంలో నూతనంగా మంజూరైన 266 మందికి పింఛన్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ జి.సుధా ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమానికి జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీలు పాల్గొని నూతన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, వైస్ ఎంపీపీలు కందుల వెంకట కోటేశ్వరరావు, డొక్కు వెంకటేశ్వరరావు, సర్పంచ్, ఎంపీటీసీలు తూము పూర్ణచంద్రరావు, దగాని బాబూజీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పింఛన్లు అందచేశారు. ముందుగా సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, పింఛన్ లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు.


మొవ్వలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు

దివ్యాంగునికి కొత్త పెన్షన్ మంజూరు

నిమ్మకూరు(పామర్రు): అర్హతే ప్రామాణికంగా అందరికీ పెన్షన్‌లను మంజూరు చేస్తున్నామని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధి నిమ్మకూరు గ్రామంలోని శాశ్వత దివ్యాంగుడు కందుల ప్రసన్నకుమార్‌కు శనివారం పెన్షన్ మంజూరు చేసి అందజేశారు. లబ్ధిదారుడికి నెలకు రూ.5 వేలు అందుతాయని చెప్పారు. సర్పంచ్ శ్రీను, సచివాలయ కన్వీనర్లు చింటు, జంపని వరహాలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పెంఛన్ అందజేత

పామర్రు: గ్రామ పరిధి చెన్నువానిపురానికి చెందిన నూతన పింఛన్ లబ్ధిదారుడైన డి.చౌదరి అనారోగ్యంతో వారం రోజులుగా విజయవాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. పెన్షన్ పంపిణీ గడువు ముగిస్తుండడంతో సచివాలయం-5 ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సహాయకురాలు అన్నెపు మాధవి విజయవాడ వెళ్లి పెన్షన్ అందజేశారు. లబ్ధిదారుడి కుటుంబ సభ్యులుచ గ్రామస్తులు మాధవిని అభినందించారు.

ప్రతి ఇంటిలో సంక్షేమ వెలుగులు


పామర్రులో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతి ఇంటిలో సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రులోని సచివాలయం-2 పరిధిలోని గాంధీనగర్, మూల మలుపుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత మూడేళ్లగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి, బ్రోచర్‌ను అందజేశారు. స్థానిక కోతిబొమ్మ డొంకలోని డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని స్థానికులు తెలుపగా సంబంధిత అధికారితో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీ విబేధాలు లేకుండా అన్ని వర్గాలకు పథకాలు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో రీజనబుల్ రవాణా చార్జీలతో ఇసుక ఇస్తున్నామని చెప్పారు.

ఎమ్మెల్యే కైలేకు అభినందనలు

పామర్రు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎంపికైన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను శనివారం పలువురు పార్టీ శ్రేణులు అభినందించారు. పామర్రు పర్యటనలో ఉన్న ఆయనను నాయకులు కలిసి శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కె.కస్తూరి, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, ధనాల కృపావతి, కాకర్ల వెంకటేశ్వరరావు, ఎస్.సింహాచలం, ఎస్.శ్రీలక్ష్మి, ఎం.సుబ్రహ్మణ్యం, ఎం.అంజిరెడ్డి, వార్డు మెంబర్లు నాగ పద్మిని, ఆరేపల్లి శ్రీహరి, కూనపరాజు మంగ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి జగనన్నను ఆశీర్వదించండి

కైకలూరు(కలిదిండి): గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డీఎన్నార్ చెప్పారు. సర్పంచ్ గండికోట ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యురాలు మూర మణిమ్మ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కలిదిండి మండలం చినతాడినాడలో శనివారం నిర్వహించారు. మూడున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి పథకాల రూపంలో పొందిన లబ్ధిని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ అమలు చేయడంతోపాటు అదనంగా పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, వైస్ ఎంపీపీ కనక దుర్గా, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు సాగి వెంకట సూర్యనారాయణరాజు, నాయకులు గద్దె ఆనంద్, గరికిముక్కు జాన్ విక్టర్, గాదిరాజు కిట్టు, పామర్తి సత్యనారాయణ, ఉపసర్పంచ్ యాళ్ల స్టీఫెన్, నీలపాల భోగేశ్వరరావు, తహసీల్దార్ తేజోమణి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


చినతాడినాడలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

వైఎస్సార్ సీపీలో చేరికలు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై పలువురు నాయకులు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే డీఎన్నార్ చెప్పారు. ఆయన నివాసం వద్ద ముదినేపల్లి మండలం గురజ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కోనేరు వెంకట నరసింహారావు, కణిజం నానీ, రాము, శ్రీను, పరిమిశెట్టి భోభానాద్రి, మండవ శ్రీను, పుట్టి శ్రీహరి అనుచరులతో కలిసి శనివారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఏసుబాబు, నాయకులు మేడూరి వెంకటేశ్వరరావు, రాచూరి కుమార్, ముప్పిరిశెట్టి వెంకటేశ్వరరావు, పేయ్యేటి కిరణ్మయి, ఎనిగర్ల రాంబాబు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

కైకలూరు: క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎమ్మెల్యే డీఎన్నార్ అభినందించారు. కలిదిండి అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన గరికిముక్కల కోటేశ్వరమ్మ, కామన ఉమామహేశ్వరీ ఇటీవల విశాఖపట్నం జిల్లాలో నిర్వహించిన పోటీలో బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచారు. వీరిలో ఉమామహేశ్వరీ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. వారు సాధించిన ట్రోఫీతో కలిదిండి ఏఎంసీ కార్యాలయంలో సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డీఎన్నార్‌కు శనివారం చూపించారు. ప్రిన్సిపాల్ త్రినాథ్, కోచ్ మాడెం రాంబాబును అభినందించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు నంబూరి శ్రీదేవి, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎమ్మెల్యే నివాసం వద్ద కైకలూరు రవీంద్రభారతీ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపాల్ రమ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డీఎన్నార్‌ను శనివారం కలిశారు. రమ్య మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన సైన్సు ఒలింపియడ్ పోటీ పరీక్షల్లో 100 మంది హాజరుకాగా 32 మంది బంగారు పతకాలు సాధించారన్నారు. మరో ఐదుగురు లెవెల్ - 2కు ఎంపికయినట్లు తెలిపారు. విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు.

జూదం వద్దు.. గ్రామీణ క్రీడలే ముద్దు

కైకలూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడిపందేలు, గుండాట వంటి జూద క్రీడలకు యువత ఆకర్షితులు కాకుండా కైకలూరు రూరల్ పోలీసులు వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాలతో కైకలూరు రూరల్ ఎస్‌ఐ చల్లా కృష్ణ ఆలపాడులో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. రూరల్ సీఐ వైవీవీఎల్.నాయుడు, టౌన్ సీఐ ఎంవీఎస్.నాగరాజు, సీఐ చల్లా కృష్ణ మాట్లాడుతూ.. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు వాలీబాల్ క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ సభ్యుడు సాధు కొండయ్య, నల్లగచ్చు బాబులు, జుంగా దాసు, మోహన్, శేషావతారం, శాఖమూరి అమ్మన్నరాజా, పెనుమాల అంబేడ్కర్, ఘంటసాల జగన్నాథం, సర్పంచ్‌లు దానం మేరీ నవరత్నకుమారి, జయమంగళ కాసులు పాల్గొన్నారు.



మండవల్లి: గన్నవరంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. 15 జట్లు పాల్గొన్నాయి. భైరవపట్నం ప్రథమ, లింగాల ద్వితీయ, అయ్యవారి రుద్రవరం జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి.

తోట్లవల్లూరు: షటిల్ టోర్నమెంట్ నిర్వహించటం అభినందనీయమని ఉయ్యూరు సీఐ ఎం.కిషోర్ బాబు తెలిపారు. భద్రిరాజుపాలెం గ్రామ యువత ఆధ్వర్యాన మండల స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి, సర్పంచ్ హేమలత, ఉప సర్పంచ్ చాగంటి తిరుమలరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఆళ్ల చంద్రిక, నిర్వాహకులు చైతన్య, గోపి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు సత్వరమే పూర్తిచేయాలి



ముదినేపల్లి రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు సత్వరమే పూర్తిచేసేందుకు లబ్ధిదారులు సహకరించాలని హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య అన్నారు. గృహనిర్మాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెదపాలపర్రు జగనన్న కాలనీలో శనివారం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కె శ్రీనివాస్, ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, హౌసింగ్ ఏఈ శేషగిరిరావు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కానుకొల్లులో హౌసింగ్ డే

మండవల్లి: మండలంలోని కానుకొల్లులో లేఅవుట్-1లో సర్పంచ్ నాగదాసి థామస్ అధ్యక్షతన హౌసింగ్ డే నిర్వహించారు. మండల స్పెషలాఫీసర్ ఎన్.పుష్పవతి, హౌసింగ్ డైరెక్టర్ సంధ్య, హౌసింగ్ ఏఈ శేఖర్, ఎలక్ట్రికల్ ఏఈ, మాజీ సర్పంచ్ పుట్టి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలు నిర్మాణం పూర్తికావాలి

గుడివాడటౌన్(నందివాడ): మండలంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలలోని ఇళ్ల నిర్మాణాలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ బీవై విష్ణు ప్రసాద్ అన్నారు. మండల కార్యాలయంలో శనివారం ఇంజనీరింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ఏఈ జిలాని, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

పక్షుల కేంద్రంలో ఫారెస్ట్ అకాడమీ ట్రైనీ సిబ్బంది



కైకలూరు: క్షేత్ర స్థాయి శిక్షణలో భాగంగా ఏపీ స్టేట్ ఫారెస్టు అకాడమీ (ఏపీఎస్ఎఫ్ఏ), రాజమహేంద్రవరం నుంచి ట్రైనీ ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు ఆటపాక పక్షుల కేంద్రాన్ని శనివారం సందర్శించారు. స్థానిక డెప్యూటీ ఫారెస్టు రేంజర్ జయప్రకాష్ కొల్లేరు ఆపరేషన్‌కు దారితీసిన పరిస్థితులు వివరించారు. పక్షులను రక్షించేందుకు ఏర్పాటైన అటవీశాఖ చట్టాలను వివరించారు. ట్రైనీలు పక్షి నమూనా మ్యూజియం, బోటు షికారు చేశారు. క్షేత్ర స్థాయి పర్యటనలో సెక్షన్ ఆఫీసర్లు 26, బీట్ ఆఫీసర్లు 29 మంది, అకాడమీ డీఎఫ్ఓలు శ్రీనివాస్, హరిగోపాల్ పాల్గొన్నారు.

బ్యాంకర్లు సహకరించాలి

పామర్రు: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మంజూరులో బ్యాంకర్లు తగు విధంగా ప్రభుత్వానికి సహాయ సహకారాలను అందించాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సంయుక్త మండల బ్యాంకర్ల, కృష్ణా జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయిరాం, ఇండియన్ బ్యాంక్ డీపీఎం మహేశ్వరరావు, కనకారావు, ఎంపీడీఓ వై.రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

తోట్లవల్లూరు: మండల వ్యాప్తంగా విద్యుత్ శాఖాధికారులు శనివారం విజిలెన్స్ దాడులు నిర్వహించారు. విజయవాడ విజిలెన్స్ ఈఈ వెంకటేశ్వర్లు, ఉయ్యూరు ఈఈ రాంభొట్లు ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల గృహాలు, వ్యాపార సముదాయాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపారు. 185 సర్వీసులకు అదనపులోడ్ కింద రూ.4.38 లక్షలు, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారి నుంచి రూ.60 వేలు, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగిస్తున్న వారికి రూ.50 వేల జరిమానా విధించినట్లు ట్రాన్స్‌కో ఏఈఈ దేవదాసు తెలిపారు.

వైఎస్సార్ బీమా అందజేత

గుడివాడటౌన్(నందివాడ): గ్రామానికి చెందిన జున్ను శివనాగమణికి రూ.లక్ష బీమా నగదును శనివారం నందివాడ సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి అందజేశారు. గ్రామంలోని జున్ను సీతారామయ్య మృతిచెందగా అయన కుటుంబ సంక్షేమానికి ప్రభుత్వం బీమా సొమ్మును మంజూరు చేసిందన్నారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తోట నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సరెళ్ల నాగేశ్వరరావు, రంగారెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్యపరీక్షలు

సోమర్వాడు(పెదపారుపూడి): మండలంలోని నాగాపురం శివారు సోమర్వాడు గ్రామంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నంలో ఉంటున్న గ్రామానికి చెందిన చిలుకూరి సత్యనారాయణ, రాజేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట నారాయణ, గుడివాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. 130 మందికి ఉచితంగా పరీక్షలు అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు. గ్రామ సర్పంచ్ నాగదేశి సుబ్రహ్మణ్యం, గుడివాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఉపాధి జాయింట్ డైరెక్టర్ హిమబిందు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కమిషనర్ మధువాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ సీఎల్ వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఏలూరు సెంట్ జోసఫ్ డెంటల్ కాలేజీ దంత వైద్య నిపుణులు ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 96 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను అందజేశారు.

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి

గుడివాడటౌన్: ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న వ్యాపారాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(సివిల్) రాజశేఖర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రూ.22 కోట్లతో ఆధునాతన వసతులతో నిర్మిస్తున్న గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణంలో ఇతర అభివృద్ధి పనుల్లో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. సమావేశానికి విచ్చేసిన పలువురు అనేక సూచనలు, సలహాలు అందించడం శుభపరిణామన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఈ సూచనలపై చర్చించి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. డీఎం జి.రాజేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యత

గుడివాడరూరల్: తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఏఎన్నార్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెఎస్ అప్పారావు పేర్కొన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాల(అటానమస్)లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉమెన్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికలకు రంగవల్లుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 రకాల రంగవల్లులను బాలికలు తీర్చిదిద్దారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పిజెఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్, మహిళా విభాగ చైర్‌పర్సన్ డాక్టర్ ఎంబి సువర్చల, అధ్యాపకులు కె.సుభాషిణి, పి.శ్రీదేవి, ఎ.దుర్గాభవానీ, ఎ.గ్రీష్మ, ఎం.సౌజన్య, డిఎస్ ప్రత్యూష పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

పామర్రు: మన సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలని సర్పంచ్ కేతావతు కస్తూరి అన్నారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్ లో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 43 మంది విద్యార్థినులు ముగ్గుల పోటీల్లో ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, ఏఎస్ఎం ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి, హెచ్ఎం శర్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ముదినేపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యంపై సిబ్బంది శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ పి.మల్లీశ్వరీ అన్నారు. పెయ్యేరు అంగన్‌వాడీ కేంద్రం, సచివాలయాన్ని ఎంపీడీఓ శనివారం తనిఖీ చేశారు. రికార్డులు, స్టాకు రిజిస్టార్లు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు సక్రమంగా సకాలంలో అందించాలని సూచించారు.